# మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి



భక్తులతో నిండిపోయిన గంగరేగు చెట్టు ఆవరణ పరిసర ప్రాంతం

చేర్యాల, జూన్ 2 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేట్, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించారు.స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యే క పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మతల్లికి సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షిణలు, కొడెల స్తంభం వద్ద కొడెలు కట్టి పూజ లు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈవో బాలాజీ, ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

బెజ్జంకి, జూన్ 2: తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని ఎంపీపీ లింగాల నిర్మల అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మం డల కేంద్రంలోని దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శారద, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, మల్లేశం, మహేందర్‌రెడ్డి, నరేశ్, రమేశ్, భూమయ్య, రవి, శేఖర్‌బాబు, బాబు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



బెజ్జంకిలోని దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లింగాల నిర్మల, నాయకులు

# మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ అండ



మిరుదొడ్డిలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, జూన్ 2 : మిరుదొడ్డి టౌన్‌లో సఫాయి కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న భూంపల్లి పరశురాములు తల్లి భూంపల్లి రాజవ్వ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి క్విం టాల్ బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింహులు. బీఆర్ఎస్ నాయకులు గొల్ల రాములు, ధర్మారం మల్లయ్య, సిరినేని వెంకటయ్య, నగేశ్ రెడ్డి, శేఖర్, గొట్టం యాదగిరి పాల్గొన్నారు.

# వడదెబ్బతో శతాధిక వృద్ధుడి మృతి

చేర్యాల, జూన్ 2 : వడదెబ్బతో శతాధిక వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం దానంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దానంపల్లికి



రాములు(ఫైల్)

చెందిన కొలిపాక రాములు (100) కొన్ని రోజులుగా కొడుతున్న విపరీతమైన ఎండలకు అస్వస్థతకు గురై ఆదివారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దకు కూతుర్లు ఉన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



గాడిచర్లపల్లిలో బోనాలను తీసుకువెళ్తున్న మహిళలు

సిద్దిపేట కమాన్, జూన్ 2 : సిద్దిపేట పట్టణ శివారులోని గాడిచర్లపల్లిలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, బైండ్లవారి ఆటపాటలు, యువకుల డాన్స్‌లు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 2 : అక్రమంగా తరలిస్తున్న 130 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. భూం పల్లి ఏఎస్సై బాలమల్లేశం తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన వంగ నరేశ్, సిద్దిపేట మండలంలోని ఎన్సాన్‌పల్లికి చెందిన కేన్నగారి నరేశ్‌రెడ్డి ఇద్దరూ కలిసి చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రజల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బి య్యాన్ని కొనుగోలు చేశారు. ఎక్కువ రేటుకు 130 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అమ్మడానికి ఏపీ25వీ-8186 నంబర్ గల డీసీఎంలో తరలిస్తున్నారు. భూంపల్లి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి భూంపల్లి గ్రా మ శివారులో ఆదివారం పట్టుకొని ఇద్దరు వ్యక్తులతో పాటు డీసీఎంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

# ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



ప్రణితను శాలువాతో సన్మానిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 2: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మద్దూరు ఎంపీటీసీ బొప్పె కనకమ్మనాగయ్య కూతురు బొప్పె ప్రణిత ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10జీపీఏ సాధించడంతో ప్రణితకు ఎంపీపీ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం కష్టపడి చదువాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నారాయణరావుపేట: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బాలకృష్ణ



దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి



మద్దూరు(ధూళిమిట్ట): ధూళిమిట్ట తహసీల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



తొగుట: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి

# ఊరూరా అవతరణ పండుగ

- అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు
- జిల్లా అంతటా పండుగ వాతావరణం
- కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేసిన కలెక్టర్ మనుచౌదరి
- తెలంగాణ అమరవీరులకు నివాళులు
- ఎక్కడికక్కడ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొండపాక(కుకునూరుపల్లి): కొండపాక లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ అవతరణ వేడుకను జిల్లా ప్రజలు గుండెలనిండా అభిమానంతో నిర్వహించుకున్నారు. ఆదివారం ఊరూవాడ, పల్లె, పట్నం అనే తేడా లేకుండా జనం ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం, మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు వైభవంగా వేడుకలు నిర్వహించారు. ప్రతి చోటా జై తెలంగాణ, జయహో తెలంగాణ నినాదాలు మిన్నంటాయి.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూన్ 2



మిరుదొడ్డి: ఎండీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గజ్జల సాయిలు



చిన్నకోడూర్: మండల పరిషత్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి



సిద్దిపేట అర్బన్: జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ



హుస్నాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



రాయపోల్: రాయపోల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా అవిష్కరించి వందనం చేస్తున్న ఎంపీపీ కల్లూరి అనితా శ్రీనివాస్



హుస్నాబాద్‌లోని ఐవోసీ భవనంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి



సిద్దిపేట టౌన్: సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో న్యాయమూర్తి,జడ్జిలు



ములుగు: పీఏసీఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి



జగదేవ్‌పూర్ : జగదేవ్‌పూర్‌లో జెండా ఆవిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వర్గల్: మల్లారెడ్డిపల్లిలో జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొన్న యువత



సిద్దిపేట అర్బన్: కమిషనరేట్ లో జెండా ఆవిష్కరిస్తున్న అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి



సిద్దిపేట: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్ పర్సన్ మంజులా రాజనర్సు



బెజ్జంకి: బెజ్జంకి మండలపరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లింగాల నిర్మల



మర్కూక్: మర్కూక్ మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పాండుగౌడ్



కోహెడ: మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కొక్కుల కీర్తి



చేర్యాల: తహసీల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ సమీర్ హైమద్‌ఖాన్



కొమురవెల్లి: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తలారి కీర్తన

# అ'పూర్వ' సమ్మేళనం



జగదేవ్‌పూర్ : సమ్మేళనంలో 999 బ్యాచ్ మునిగడప పూర్వవిద్యార్థులు



బెజ్జంకి : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

బెజ్జంకి, జూన్ 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90లో టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సత్యార్జున గార్డెన్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకలు నెమరువేసుకొని ఉత్సాహంగా గడిపారు. అనంతరం గురువులను సన్మానించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో..**

జగదేవ్‌పూర్, జూన్2: మండలంలోని మునిగడప జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఖదీర్, కిరణ్, రమ, కృష్ణ, నరేందర్, బాల్‌రాజ్, మల్లేశ్, శ్రీకాంత్, రత్న, కుమారి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

# మృతుడి కుటుంబానికి పరామర్శ

జగదేవ్‌పూర్, జూన్ 2: మండలంలోని అలిరాజ్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాపిరెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గుండా రాంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం రామకృష్ణారెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు లోలాకర్‌రెడ్డి, దుర్గారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

తొగుట, జూన్ 2: షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ సంఘటన మండలంలోని లింగాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసని మహిపాల్ వ్యవసాయ పొలం వద్ద ఆదివారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో గడ్డివాముతో పాటు పక్కనే ఉన్న ట్రాక్టర్ కాలిపోయింది.



కాలిబూడిదైన ట్రాక్టర్,గడ్డి వాములు

# పంచాయతీ కార్యదర్శికి వేధింపులు

**కొమురవెల్లి పీఎస్‌లో ఫిర్యాదు**

కొమురవెల్లి, జూన్ 2 :మండలంలోని తపాస్‌పల్లిలో సంబంధం లేని సమస్యలు పరిష్కరించాలని గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూపులో పెట్టి తనను వేధిస్తున్నారని తపాస్‌పల్లి పంచాయతీ కార్యదర్శి పంచాక్షరీ కొమురవెల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. గ్రామంలో సంబంధం లేని సమస్యను తన దృష్టికి తెచ్చి మూడు నెలల నుంచి పరిష్కరించాలని యువకులు తనను వేధిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలో కూర్చున్న ఏజెంట్లకు సైతం భోజనం పెట్టించాలని వాపోయింది. ప్రభుత్వం తమదని తాము చెప్పినట్లు నడుచుకోవాలని సదరు యువకులు పంచాయతీ కార్యదర్శిని వేధిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన పిర్యాదు మేరకు పీఎస్‌లో సదరు యువకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రశ్నించినందుకు తమపై పంచాయతీ కార్యదర్శి కేసు పెట్టిందని పోలీస్ స్టేషన్ ముందు దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు పంచాయతీ కార్యదర్శిపై యువకులు ఫిర్యాదు చేశారు. పంచాయతీల్లో నిధులు లేనప్పటికీ గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహిస్తున్న నన్ను కావాలనే వేధిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఆరోపించింది.

# వాడవాడలా జాతీయ జెండాల ఆవిష్కరణ



గజ్వేల్ : మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ రాజమౌళి



గజ్వేల్ : రిమ్మనగూడలో జెండావిష్కరణ చేస్తున్న ప్రత్యేకాధికారి నాగరాజు

# నిరుపేదలకు బియ్యం పంపిణీ

సిద్దిపేట టౌన్,జూన్ 2 : సిద్దిపేట ఇందిరమ్మ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు అన్నపూర్ణ పథంలో భాగంగా బియ్యం, మహిళలకు చీరలు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు మంకాల శ్రీనివాస్, కృష్ణమూర్తి, బాలరాజ్, శివకుమార్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

రాయపోల్, జూన్ 2 : పోగొట్టుకున్న ఫోన్‌ను అధునాతన టెక్నాలజీ ఉపయోగించి బాధితుడికి రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అందజేశారు.వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లికి చెందిన కిచ్చిగారి అశోక్ ఇటీవల స్వగ్రామం నుంచి రాయపోల్ మండల కేంద్రానికి రాగా మార్గమధ్యలో ఫోన్ పడిపోయింది. దీంతో అతను రాయపోల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అధునాతన టెక్నాలజీ ఉపయోగించి ఆ సెల్‌ఫోన్ రికవరీ చేసి ఆదివారం ఫిర్యాదు దారుడికి అందజేశారు.